**ఈ పాలసీలో, పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలోని పెట్టుబడి రిస్క్ పాలసీదారునిచే భరించబడుతుంది.**

''ఒప్పందం మొదటి ఐదు సంవత్సరాలలో యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులు ఏవిధముగా నగదుగా (లిక్విడిటీ) అందించవు. ఐదో సంవత్సరం ముగింపు వరకు యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులలో పెట్టిన డబ్బు పెట్టుబడులను పూర్తిగా లేదా పాక్షికంగా అప్పగించుకునే లేదా విడిపించుకునే వీలు పాలసీదారులకు ఉండదు''

## ఎస్‌బిఐ లైఫ్ - స్మార్ట్ వెల్త్ బిల్డర్ ఎందుకు?

మీ వ్యక్తిగత మరియు ఆర్థిక లక్ష్యాలను సాధించుకునేందుకు మీరు జీవితంలో ఎల్లప్పుడు ఎదగాలనే లక్ష్యం కలిగివుంటారు. ఒకవైపు మీరు వ్యక్తిగత లక్ష్యాలను సాధించుకునే పనిలోవుంటే, మరోవైపు **ఎస్‌బిఐ లైఫ్ - స్మార్ట్ వెల్త్ బిల్డర్** మీ కుటుంబ ఆర్థిక భద్రత పట్ల శ్రద్ధ చూపుతూ, మార్కెట్ అనుసంధానమైన రాబడులతో మీ ఐశ్వర్యాభివృద్ధి అవకాశాలను పెంపొందిస్తుంది.

- **భద్రత:** ఏదైనా దురదృష్టకరమైన సంఘటన జరిగితే, మీ కుటుంబం ఆర్థిక అవసరాలు తీర్చడంలో తోడ్పడుతుంది.
- **దీర్ఘ కాలానికి ఐశ్వర్యాభివృద్ధి:** వార్షిక నియమిత ప్రీమియంలో 125% వరకు హామీపూరిత జమలు# మరియు మార్కెట్ అనుసంధాన రాబడుల లాభాన్ని ఒకేసారి పొందుతూ లక్ష్యాల ఆధారమైన పొదుపులను చేసుకోవచ్చు.
- 11వ సంవత్సరం నుంచి ప్రీమియం కేటాయింపు ఛార్జీ ఉండదు.
- **సౌకర్యాలు :** ఉత్పత్తితో దిగువ పేర్కొన్నవి లభిస్తాయి:
  - నియమిత లేదా పరిమిత వ్యవధుల్లో లేదా ఒకేసారి ఏకమొత్తంగా ప్రీమియమ్స్ చెల్లించుకునే ఎంపిక.
  - 11 ఫండ్ ఎంపికల నుంచి ఎంచుకోవచ్చు. మీరు ఫండ్స్ మధ్య కూడా 'మార్చుకునేందుకు' ఎంచుకోవచ్చు.
  - 'సెటిల్‌మెంట్ ఎంపిక' ద్వారా ఏకమొత్తంలో లేదా నియమిత ఇన్‌స్టాల్‌మెంట్స్ రూపంలో మృత్యు లాభాన్ని పొందడం. సెటిల్‌మెంట్ వ్యవధి కొనసాగుతున్నప్పుడు, పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలోని పెట్టుబడి రిస్కును లాభాన్ని పొందిన వారు భరిస్తారు.
- **ద్రవ్యత:** 6వ పాలసీ సంవత్సరం నుంచి లేదా జీవిత బీమా తీసుకున్నవారు 18 సంవత్సరాల వయసుకు చేరుకోవడంతో, ఏది తర్వాత అయితే అప్పుడు పాక్షికంగా విడిపించుకోవచ్చు.
- **పన్ను సేవింగ్స్**:** ఆదాయం పన్ను చట్టం, 1961 కింద ప్రస్తుత నియమాల ప్రకారం.


#10వ పాలసీ సంవత్సరం ముగింపులో మరియు తదనంతరం ప్రతి 5వ సంవత్సరాలకు వార్షిక ప్రీమియం/సింగిల్ ప్రీమియం యొక్క ముందు నిర్దేశించబడిన శాతం ప్రకారం హామీపూరిత జమలను ఫండ్ విలువకు చేర్చడం జరుగుతుంది, అయితే దీని కోసం ప్రతిపాదిత జమ తేది నాడు పాలసీ అమలులో ఉండాలి. పాలసీ వ్యవధి ఎంత ఎక్కువ ఉంటుందో అంతే ఎక్కువ హామీపూరిత జమలు ఉంటాయి. క్రమబద్ధమైన ప్రీమియం ప్లాన్ కింద 30 సంవత్సరాల పాలసీ వ్యవధిని ఎంచుకోవడంతో గరిష్టంగా 125% హామీపూరిత జమలు ఉంటుంది.

**పన్ను లాభాలు ఆదాయం పన్ను నియమాల ప్రకారం ఉంటాయి మరియు సమయ సమయానికి మార్పుకు లోబడి ఉంటాయి. మరింత సమాచారం కోసం దయచేసి మీ పన్ను సలహాదారున్ని సంప్రదించండి.


## ఉదాహరణ

| శ్రీ. సంజయ్‌గారు ఎస్‌బిఐ లైఫ్ - స్మార్ట్ వెల్త్ బిల్డర్ పాలసీని తీసుకున్నారు. వివరాలు దిగువ విధంగా ఉంటాయి: | | |
|---|---|---|
| వయసు - 35 సంవత్సరాలు | ప్లాన్ రకం - రెగ్యులర్<br>ఫ్రీక్వెన్సీ - సంవత్సరానికి | పాలసీ వ్యవధి - 30 సంవత్సరాలు<br>ప్రీమియం చెల్లింపు వ్యవధి (పిపిటి) - 30 సంవత్సరాలు |
| వార్షిక ప్రీమియం - ₹50,000 ప్ర.సం. | ప్రాథమిక బీమా రాశి - ₹5,00,000 | ఫండ్ - 100% ఈక్విటీ ఫండ్ |

1. **మెచ్యూరిటీ లాభం (ఏకమొత్తం):** మెచ్యూరిటీ తేది నాడు, సంజయ్‌గారు మెచ్యూరిటీ లాభం, హామీపూరిత పెట్టుబడి రాబడుల ఆధారంగా, దిగువ ప్రకారం ఉంటుంది :




2. **మరణ ప్రయోజనం (ఏకమొత్తం) :** ఒకవేళ దురదృష్టవశాత్తున 20వ పాలసీ సంవత్సరం ముగింపులో సంజయ్‌గారు మరణిస్తే, మృత్యువు లాభం, అంచనా పెట్టుబడుల ఆధారంగా, దిగువ విధంగా ఉంటుంది:




^^అంకెలు ఉదాహరణ కోసం మరియు ఆరోగ్యవంతమైన జీవిత కోసం. పైన పేర్కొన్న రాబడులు @4% మరియు @8% ప్ర.సం. విధంగా ఊహించిన ధరలు, వర్తించిన అన్ని ఛార్జీలను పరిగణలోకి తీసుకున్న తర్వాత ఉదాహరణ సూచికలు మాత్రమే అని దయచేసి గమనించండి. వీటికి హామీ ఉండదు మరియు ఇవి రాబడులకు ఎగువ లేదా దిగువ పరిమితులు కావు. యూనిట్ అనుసంధానమైన జీవిత బీమా ఉత్పత్తులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటాయి. ఈ కాంట్రాక్ట్ క్రింద ప్రతిపాదించబడుతున్న రకరకాల ఫండ్స్, ఫండ్ యొక్క పేర్లేగానీ, ఈ పథకాల యొక్క నాణ్యతను, వాటికి భవిష్యత్తులోగల అవకాశాలను లేదా రాబడులను సూచించవు. మరింత సమాచారం కోసం దయచేసి మీ పాలసీకి ప్రత్యేకమైన లాభాల ఉదాహరణను అడగండి.

## ప్లాన్ వివరాలు

| | | | |
|---|---|---|---|
| ప్రవేశ వయసు* | **కనీసం :** 2 సంవత్సరాలు[$$] | **గరిష్ఠం :** 55 సంవత్సరాలు | |
| మెచ్యూరిటీ వయసు* | **కనీసం :** 18 సంవత్సరాలు | **గరిష్ఠం :** 70 సంవత్సరాలు | |
| ప్లాన్ విధానం | రెగ్యులర్ ప్రీమియం/పరిమితమైన ప్రీమియం/సింగిల్ ప్రీమియం | | |
| ప్రీమియం చెల్లించే వ్యవధి (పిపిటి) మరియు దానికి సంబంధించిన పాలసీ వ్యవధి (పిటి) | **ప్లాన్ విధానం** | **పాలసీ వ్యవధి (సంవత్సరాలు)** | **ప్రీమియం చెల్లించే వ్యవధి (సంవత్సరాలు)** |
| | **రెగ్యులర్ ప్రీమియం** | 12 నుంచి 30 (రెండింటినీ కలుపుకుని) | పాలసీ వ్యవధి అంత |
| | **పరిమిత ప్రీమియం చెల్లించే వ్యవధి (ఎల్‌పిపిటి)** | 12 నుంచి 14 (రెండింటినీ కలుపుకుని) | 7 |
| | | 15 నుంచి 19 (రెండింటినీ కలుపుకుని) | 7 / 10 / 12 |
| | | 20 నుంచి 30 (రెండింటినీ కలుపుకుని) | 7 / 10 / 12 /15 |
| | **సింగిల్ ప్రీమియం** | 5 నుంచి 30 సంవత్సరాలు (రెండింటినీ కలుపుకుని) | పాలసీ ప్రారంభంలో ఒక్కసారి చెల్లింపు |
| ప్రీమియం మొత్తం (₹100 గుణాంకాలలో) | **ప్లాన్ విధానం** | **కనీసం (₹)** | **గరిష్ఠం (₹)** |
| | **రెగ్యులర్ ప్రీమియం (వార్షిక)/** | ₹30,000 | ₹2,50,000; బోర్డ్ ఆమోదించిన అండర్‌రైటింగ్ పాలసీ ప్రకారం ఉంటుంది |
| | **పరిమిత ప్రీమియం చెల్లింపు వ్యవధి (వార్షిక)** | ₹40,000 | |
| | **సింగిల్ ప్రీమియం** | ₹65,000 | |
| ప్రీమియం తరచుదనం | సింగిల్ / వార్షిక | | |
| మూల బీమా రాశి | **ప్లాన్ విధానం** | | |
| | **రెగ్యులర్ ప్రీమియం మరియు పరిమిత ప్రీమియం చెల్లించే వ్యవధి** | 10 x వార్షిక ప్రీమియం[1] | |
| | **సింగిల్ ప్రీమియం** | 1.25 x సింగిల్ ప్రీమియం | |

*వయసుకు సంబంధించిన అన్ని సూచికలు చివరి పుట్టిన రోజు నాటివి.

[$$]మైనర్ జీవితాల విషయాలలో, మెచ్యూరిటీ సమయంలో జీవిత బీమా తీసుకున్నవారు మేజర్ అయ్యేలా సరైన విధంగా పాలసీ వ్యవధిని ఎంచుకోవాలి. మైనర్ జీవితాల విషయంలో, పాలసీ ప్రారంభ తేదీ మరియు రిస్క్ ప్రారంభ తేదీ ఒకటే అయి ఉంటుంది.

[1]వార్షిక ప్రీమియం వర్తించే పన్నుల మినహాయింపుతో సంవత్సరానికి చెల్లించవలసిన ప్రీమియం మొత్తం.

'ప్రీమియం కేటాయింపు ఛార్జీలు', 'పాలసీ కార్యనిర్వహణ ఛార్జీలు', 'ఫండ్ నిర్వహణ ఛార్జీలు', ఇలాంటి మొదలగు ఛార్జీలను తగ్గించుకోవడం జరుగుతుంది. ఐఆర్‌డిఏఐ ముందస్తు ఆమోదం మేరకు ప్రీమియం కేటాయింపు ఛార్జీలు మరియు మోర్టాలిటీ ఛార్జీలు మినహా అన్ని ఛార్జీలు మార్పుకు లోబడి ఉంటాయి.

ఛార్జీల పూర్తి జాబిత మరియు అవి పనిచేసే విధానం గురించి, దయచేసి అమ్మకాల బ్రోచర్ చూడండి.

మొదటి 5 పాలసీ సంవత్సరాలలో అప్పగింత అభ్యర్థన ఉంటే, ఫండ్ విలువను 6వ పాలసీ సంవత్సరం మొదటి పని రోజున చెల్లించడం జరుగుతుంది. అప్పగింత అభ్యర్థన 5 పాలసీ సంవత్సరాల తర్వాత ఉంటే, ఫండ్ విలువను వెంటనే చెల్లించడం జరుగుతుంది.

## తగ్గింపుల నిషేధం

**సమయ సమయాలకు సవరించబడిన బీమా చట్టం, 1938 సెక్షన్ 41 :**

అ) ఏ వ్యక్తీ, భారతదేశంలోని జీవితాలకు లేదా ఆస్తికి సంబంధించి ఏరకమైన ప్రమాదాలను గురించి ఒక బీమా తీసుకునేందుకు లేదా పునరుద్ధరించేందుకు లేదా కొనసాగించేందుకు ప్రేరేపణగా చెల్లించదగిన కమిషన్ మొత్తంలో లేదా భాగంలో ఏ తగ్గింపును గానీ లేదా పాలసీపై చూపించబడిన ప్రీమియం యొక్క ఏ తగ్గింపునుగానీ ఏ వ్యక్తికి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ అనుమతించరాదు లేదా అనుమతించేందుకు ప్రతిపాదించరాదు, అలాగే పాలసీని తీసుకుంటున్న లేదా పునరుద్ధరించుకుంటున్న లేదా కొనసాగిస్తున్న ఏ వ్యక్తీ, బీమా చేసే వ్యక్తి ప్రచురించబడిన ప్రాస్పెక్టస్ లేదా పట్టికల ప్రకారం అనుమతించ బడే తగ్గింపు తప్ప, ఏ తగ్గింపును స్వీకరించరాదు.

ఆ) ఈ సెక్షన్ అనుసరించడంలో ఏదైనా వ్యక్తి తప్పు చేస్తే, అలాంటి వ్యక్తికి పది లక్షల రూపాయల వరకు జరిమాన విధించడం జరగవచ్చు.

**Toll-free No.:** 1800 267 9090 | SMS '**LIBERATE**' to 56161 | **Email:** info@sbilife.co.in | **Web:** www.sbilife.co.in
(Between 9.00 am & 9.00 pm)

ఎస్‌బిఐ లైఫ్ – స్మార్ట్ వెల్త్ బిల్డర్ ఒక వ్యక్తిగత, యూనిట్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, లైఫ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తి.

**దురుద్దేశమైన ఫోన్ కాల్స్ మరియు ఊహాజనితమైన/మోసపూరితమైన ఆఫర్స్‌తో జాగ్రత్తగా ఉండండి.**
ఇన్సూరెన్స్ పాలసీల అమ్మకం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియం పెట్టుబడి వంటి ప్రక్రియలలో IRDAI ప్రమేయం కలుగచేసుకోదు. అటువంటి ఫోన్ కాల్స్ అందుకున్న ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందని మనవి.

యూనిట్ ఆధారిత లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలో చెల్లించిన ప్రీమియం, క్యాపిటల్ మార్కెట్లకు సంబంధించిన పెట్టుబడి ప్రమాదాలకు లోబడి ఉంటాయి మరియు ఫండ్ యొక్క పనితీరు, క్యాపిటల్ మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలను బట్టి, యూనిట్ల యొక్క ఎన్ఏవి పైకి వెళ్ళవచ్చు లేదా కిందకు రావచ్చు. బీమా చేసిన వారే అతని/ఆమె నిర్ణయానికి బాధ్యులు. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కం. లి. ఇన్సూరెన్స్ కంపెనీ యొక్క పేరు మరియు ఎస్‌బిఐ లైఫ్ – స్మార్ట్ వెల్త్ బిల్డర్ యూనిట్ లింక్డ్ ఆధారిత లైఫ్ ఇన్సూరెన్స్ కాంట్రాక్ట్ యొక్క పేరు మాత్రమేగానీ, కాంట్రాక్ట్ యొక్క నాణ్యతను, దాని భవిష్యత్తులోని అవకాశాలను, రాబడులను ఏ విధంగానూ, సూచించవు. దయచేసి సంబంధిత ప్రమాదాలను, వర్తించే చార్జీలను మీ ఇన్సూరెన్స్ సలహాదారుని లేదా మధ్యవర్తి నుండి లేదా బీమా చేస్తున్న వారు ఇచ్చే పాలసీ పత్రం నుండి తెలుసుకోండి. ఈ క్రాంట్రాక్ట్ క్రింద ప్రతిపాదించబడుతున్న రకరకాల ఫండ్స్, ఫండ్ యొక్క పేర్లేగానీ, ఈ పథకాల యొక్క నాణ్యతను, వాటికి భవిష్యత్తులోగల అవకాశాలను మరియు రాబడులను ఏ విధంగానూ సూచించవు. ఫండ్ గతంలోని కార్యచరణ భవిష్యత్తు కార్యచరణకు సూచిక కాదు. ఈ పాలసీ కింద చెల్లించే లాభాలన్ని సమయ సమయాలకు వర్తించే పన్ను చట్టాలు మరియు ఆర్థిక అంశాలకు లోబడి ఉంటాయి, వివరాల కోసం దయచేసి మీ పన్ను సలహాదారులను సంప్రదించండి. ప్రమాదాంశాలు, నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాలకోసం దయచేసి విక్రయాన్ని ముగించేందుకు ముందు, సేల్స్ బ్రోచర్‌ని శ్రద్ధగా చదవండి. పైన పేర్కొన్న వ్యాపార చిహ్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాది మరియు లైసెన్స్ కింద ఎస్‌బిఐ లైఫ్ ద్వారా వాడడం జరుగుతుంది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్. రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్ : నటరాజ్, ఎమ్. వి. రోడ్ అండ్ వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే జంక్షన్, అంధేరి (తూర్పు), ముంబయి-400 069.

**IRDAI రిజిస్టర్డ్ నం. 111** | CIN: L99999MH2000PLC129113.

NW/1K/Cr1/ver1/12/21/SP/TEL